

# పాల్ నురుగల సైన్యం రావాలి! మురికిపై దాడిని చేయాలి!!




మురికి, జిడ్డు, మరకలపై పాల్ నురుగుల దాడి ప్రారంభం కానివ్వండి! పాల్ నురుగుల సైన్యాన్ని రంగంలోకి దిగనివ్వండి!! మురికి జిడ్డు మరకలతో ఇవి కలియబడడం చూడండి. వాటిని సమూలంగా నాశనంచేసి, తళతళలాడే స్వచ్ఛమైన తెల్లని బట్టలు మిగులుతాయి.




ఉత్పత్తిదారులు :
అల్ట్రా మరైన్ అండ్ పిగ్‌మెంట్సు లిమిటెడ్
రాణిపేట, తమిళనాడు

Sista's UPL-25A 81-Tel


"సారీ! నా భార్యకు కేన్సర్. ఆపరేషనుకి రెండువేల రూపాయలు కావాలి. పి. ఎఫ్ లోను ఆల్‌రెడీ ఒకటి రన్నవుతోంది. అప్లై చేస్తే తిప్పి పంపేశారు. మీరు దయతలిస్తే..." "ఎందుకయ్యా అయ్యగార్ని అలా విసిగిస్తావ్? చెప్తే వీక్కాదు." అక్కౌంటెంటు అంటున్నాడు రావ్ ఉలిక్కిపడ్డాడు ఇవే మాటలు తను ఇరవై యేళ్ల కిందట అన్నాడు అక్కౌంటెంటు గారు చెప్తున్నారు ఒకలోను తీరకుండా ఇంకోటి ఇవ్వడానికి వీలు లేదట అయినా మూర్తి మొత్తం సర్వీసు రెండు మూడేళ్లే బేలన్సు పెద్దగా ఏమీ లేదట వున్న బేలన్సు కాస్తా కొద్ది నెలల కిందటే తీసేసుకున్నాడట. మళ్ళీ లోను రావ్ 'నే చూస్తాను' అని ముక్తసరిగా చెప్పి యిద్దర్నీ పంపేశాడు. రావ్ మనసు మనసులో లేదు గతమంతా ఒక్కసారి గుర్తుకొచ్చింది.

అవి తను కొత్తగా జీవితంలో ప్రవేశించిన రోజులు. కొత్తగా ఉద్యోగంలో చేరిన రోజులు కూడా మద్రాసులో ఓ చిన్న కంపెనీలో ఓ చిన్న వుద్యోగం. అప్పుడే రాధతో పెళ్ళి అయింది. రాధ, తను సుమారు ఓ ఏడాది పాటు స్వర్గం చూశారు ప్రేమ వివాహం కనుక అయినవాళ్ళందరికీ దూరమయ్యారు. మద్రాసు సబర్బ్స్‌లో ఓ చిన్న యిల్లు అద్దెకు తీసుకుని రాధని తెచ్చుకున్నాడు. ఇంటద్దె కొంచెం ఎక్కువే జీతం బొటాబొటీ సరిపోతూంది. అయినా సరిపెట్టుకునేవారు. ఇల్లు అప్‌స్టెయిర్ పోర్షను. వీకెండ్స్‌లో మద్రాసు పరిసరాలన్నీ చుట్టేసేవారు. ప్రతి వారం ఎక్కడికో అక్కడికి వెళ్ళి, రాధకి మద్రాసంతా చూపించాడు.

ఒకసారి బహారీస్‌లో ఐస్‌క్రీమ్ తిన్నారు. సరదాగా పేరిస్ దగ్గర చైనా బజార్ చూసి నేషనల్ లాడ్జిలో తెలుగు భోజనం తిన్నారు. హైకోర్టు బిల్డింగులో టవర్ చివరి వరకూ ఎక్కలేక రాధ అవస్థపడి పోయింది. 'అబ్బా నేనెక్కలేను బాబూ' అని మెట మీద కూర్చుండి పోయింది నేరోవే అయినా రాధని కొన్ని క్షణాలు తనెత్తుకుని నడిచాడు. 'అబ్బా వదలండి వెనకాల ఎవరో వస్తున్నారు' అంది రాధ. మరోసారి మెరీనాలో బీచ్ షికార్లు. రాధ చీర కుచ్చెళ్ళు మీదికి దోపుకుని ఆ కెరటాల్లో లేడిలా పరిగెత్తింది. వేరుశనగపప్పు కొనుక్కుని తిన్నారు. రాధ అక్కడ గవ్వలు, శంఖాలు ఏరి

# అవసరం

— ఓ.యస్.యన్.శాస్త్రి



ఏరింది. 'తమిళుల కెంత భక్తండీ. అడుగడుగునా గణేశ్, మురుగన్ విగ్రహాలు, గుళ్ళూనూ' అంది రాధ. 'మనం వీళ్ళను చూసి చాలా నేర్చుకోవాలి రాధా' అనేవాడు. ఎలక్షన్ టైమేమో మెరీనా బీచ్ ఒడ్డున పెద్ద పెద్ద పండాల్స్‌లో కాంగ్రెసు, డి. ఎమ్. కె. మొదలైనవాళ్ళ పొలిటికల్ మీటింగ్స్ జరిగేవి వాళ్ళు స్వచ్ఛమైన టమిల్‌లో రాష్ట్ర భక్తిని ప్రబోధించేవారేమో. ఒక్క ముక్క కూడా ఇతరులకి అంటే టమిల్ రానివాళ్ళకి అర్థమయ్యేది కాదు. సెఫైర్‌లో ఇంగ్లీషు సినిమా చూశారు. ఇంకోసారి శివాజీగణేశన్ తమిళ సినిమా చూశారు. అందులో శివాజీ గుక్క తిప్పకో కుండా పావుగంటసేపు డైలాగులు చెప్పడం చూసి ఆశ్చర్యపడ్డారు.

*      *      *

పున్నమి రాత్రుళ్ళలో డాబా మీద పడుకొని కబుర్లు చెప్పకునేవారు. పన్నెండు ఒంటిగంటవరకూ కబుర్లు అలా సాగిపోయేవి. పువ్వుల సౌరభాలతో రాధ కరిగిపోయేది. ఉదయం ఆఫీసుకి వెళ్ళేముందు కొత్త వీక్లీలు, మంత్లీలు కొని రాధ కిచ్చి మరీవెళ్ళేవాడు. రాధ కవే కాలక్షేపం. అందులోని మంచి మంచి సీరియల్సు కథలూ అవి రాధ కట్ చేసేది అవన్నీ బైండ్సు చేయించాడు. ఇప్పటికీ అవన్నీ అలాగే ఉన్నాయి చెక్కు చెదరకుండా.


ఒక వారం మహాబలిపురం వెళ్ళారు బస్సులో. అక్కడ పాండవుల రథాలు, ఏనుగులు, శిల్పాలు తనివితీరా చూశారు. లైట్‌హౌస్ ఎక్కారు ప్రతి శిల్పం దగ్గరా రాధ ఫొటోలు తీశాడు తాను. రాధకి మహాబలిపురం వింతగానో నచ్చింది. అక్కడే షోరు టెంపుల్ పాటి గోడలపైన తనూ రాధా కలిసి ఫొటో తీయించుకున్నారు. అవన్నీ ఇంకా పదిలంగా ఆల్బమ్‌లో అలానే ఉన్నాయి. తన మనసులో లాగే రాధ వాటిలో సజీవంగా కోమలంగా పువ్వులా ఉంది. అక్కడ శంఖాలు. పూసల బేగ్గు, హారం అవీ కొన్నారు. ఏ బలల బఫం అని మళ్ళీ జుస్వేక్కారు. రాజులు పోయినా రాజ్యాలు నశించినా శిల్ప సంపద మిగిలిపోయింది. కవిగారి పాట 'మహాబలిపురం, మహాబలిపురం ... పల్లవరాజు'' గుర్తుకొస్తుంది అవి చూస్తూంటే. అక్కడే షాజహాన్ గొప్పవాడనీ తనూ, వట్టి పిచ్చివాడనీ రాధ వాదించుకున్నారు. 'తప్పు రాధా! ఆ చక్రవర్తి ప్రేమని అంత తక్కువగా అంచనా వేయకు. ప్రేమలో ఆయన భగవంతుణ్ని చూశారు అది నిర్మలమైన ప్రేమ. గాడ్ ఈజ్ లవ్ అంటారు. కొందరికి సంగీతం, కొందరికి భక్తి, మరికొందరికి ఆటలు ఇలా ఎవరి ప్రవృత్తిని బట్టి వారి వారికి ఇష్టంగా ఉంటుంది. ఆయన ముంతాజ్‌లో భగవంతుణ్ణి అదే అల్లాని చూశాడు' అన్నాడు తను ఆవేశంగా.

కొత్త సంసారం కనుక రాధ వచ్చీరాని వంటతో సర్దుకునేవారు. ఓసారి ఉప్పెక్కువ వేసేది. మరోసారి కారం, ఇంకోసారి చప్పిడి, అయినా అలాగే తినేసేవారు. ఒకసారి శుచిగా స్నానం అదీచేసి ఏమీ తినకుండా మైలాపూర్‌లోని కపాలేశ్వర కోయిల్‌కి, ట్రిప్లికేనులోని పార్థసారథి కోయిల్‌కి తయారయ్యి వెళ్ళారు. రాధ ఎర్ర పట్టుచీరె జాకెట్టులో దేవతలా ఉంది ఆవాళ తరువాత అదే డ్రస్సులో ఇంటి డాబా మీద ఫొటో తీశాడు తను. 'దేముణ్ణి ఏంకోరుకున్నావు రాధా' అంటే 'మీ చేతుల మీదుగా వెళ్ళిపోతే చాలు' అంది. 'అదేమిటి అప్పుడే వెళ్ళిపోవడం అంటున్నావు, ఇంకా మన జీవితాలు మొదలులోనే ఉన్నాయి' అన్నాడు తను రాధని హత్తుకుంటూ. ఆఫీసులో ఓ ఫ్రెండు కాంప్లిమెంటరీలు ఇస్తే క్రికెట్ టెస్టు మేచికి వెళ్ళారు. రాధకి ఆ స్కోర్లు, వివరాలు అవేమీ అర్థం కాలేదు. ఊరికే జనం మధ్యలో గోల, గగ్గోలు, అరవడంతో తెగ బాధపడి పోయేది రాధ తరచూ ఇంటాయన వచ్చి అడిగేవాడు 'ఏమ్మా రాధమ్మాళ్! నిండా సౌఖ్యంగా ఉండాదా?' అని వచ్చీరాని తెలుగులో.

*      *      *

సమ్మరులో నీళ్ళు పైకి వచ్చేవి కావు. రాధ కింద నూతిలోంచి తోడి అవస్థపడి మీదకు తెచ్చేది అప్పుడే సూర్య గ్రహణం వచ్చింది. రాధ ఎర్లీ మంత్స్‌లో ఉండడంవల్ల కదలకుండా పడుకుంది ఆ గ్రహణం విడిచేవరకూ. నీళ్ళు తెస్తూ తెస్తూ అప్పుడే




# అవసరం

మెట్టు మీద జారి పడిపోయింది అలా అబార్షన్ జరిగింది పాపం! ఇంటాయన వాళ్ళ కుటుంబం రాధని కంటికి రెప్పలా కాపాడారు.

వైకుంఠ ఏకాదశికి బస్సులో తిరుపతి వెళ్ళారు. మీదని చలి వణికించేసింది. చౌల్ట్రీలో ఓ రూము తీసుకుని గడిపారు. వెంకటేశ్వరుడు, అలివేలు మంగ, గోవిందరాజ స్వామి అందరి దర్శనాలు చకచకా పూర్తి చేశారు. అక్కడే వచ్చేస్తూంటే రాధ వాళ్ళ కుటుంబం అనుకోకుండా కనపడ్డారు. రాధ 'నాన్నా' అని పలకరించింది. కాని ఆయన చీదరించుకున్నారు. 'మామగారూ' అని తను పలకరించాడు. 'ఎవ్వడ్రా నీకు మామ, నా కూతుర్ని నాకు కాకుండా చేసి' అన్నారాయన. అయినా తను బాధ పడలేదు. కాళ్ళా వేళ్ళా పడ్డ రాధని తీసేసి నిర్దాక్షిణ్యంగా వెళ్ళిపోయి నప్పుడు బాధపడ్డాడు తను. రాధ అమ్మగారూ, తమ్ముళ్ళు విస్మయంగా చూస్తూ వుండిపోయారు. 'రాధా! బాధపడకు' అని తన అక్కున చేర్చుకున్నాడు. రాధ కళ్ళల్లో కన్నీళ్ళు తను చూడలేక పోయాడు. తను చలించిపోయాడు. వారం రోజుల వరకూ రాధ కోలుకోలేదు. 'పోనీలే రాధా! నాకునువ్వూ నీకూ నేనూ' అన్నాడు తను.

మూర్ మార్కెట్టంతా తిరిగి చిన్న చిన్న సామానులు ఎన్నో కొన్నారు. అడయార్‌లో మర్రిచెట్టు దగ్గర రాధకి పంజాబీ డ్రస్‌లో ఫోటో తీశాడు. దసరాలలో గాన సభలకి వెళ్ళారు. బాలమురళి, ఎమ్. ఎస్. చిట్టిబాబు వీళ్ళందరి కర్నాటక సంగీత గానామృతం వినే భాగ్యం కలిగింది రాధ రోజూ సాయంత్రం తను వెళ్ళేసరికి జడ అల్లుకుంటూ 'కలగంటి కలగంటి కలువరేకుల వంటి' అంటూ పాడేది. తను వెనకగా వెళ్ళి కళ్ళుమూసి, ఆ కలువ కళ్లను ముద్దాడేవాడు. ఎక్జిబిషన్ లో జయింట్ వీల్ ఎక్కారు. రాధ కళ్ళు తిరిగి తనను గట్టిగా వాటేసుకుంది. ఒకసారి మింట్ దగ్గర తెలుగు సినిమాకి వెళ్ళారు. అప్పుడు తెలిసిన సినీ యాక్టర్లు యిద్దరు ముగ్గురు అదే సినిమాకు వచ్చారు. అలా ప్రతి రోజూ ప్రతి వారం ఆనందంగా పండగలా గడిచిపోయేవి.

* * *


అలా మూడు పువ్వులు ఆరు కాయలుగా

దీర్ఘవ్యాధులకు ఉత్తమ వైద్యం

దురభ్యాసములకు లోనై,
దాంపత్యసౌఖ్యంపొందలేనివార్కి
హెర్నియా, చర్మవ్యాధులకు
పోష్టుద్వారా వరిబీజం(బుడ్డ)
ఇస్నోఫిలియా ఉబ్బసం (దమ్ము)
జీర్ణాశయ(గ్యాస్ట్రిక్)మూత్ర,స్త్రీల
వ్యాధులకు ఆపరేషన్ లేకుండా
చికిత్స చేయబడును. -రండి

డా॥ దేవర

3/1 బ్రాడీపేట, గుంటూరు. (A.P.)









"కర్కశంగా, గరుకుగా ఉండే
పళ్ళపొడులు మీ పళ్ళకు,
చిగుళ్ళకు
హానికలిగించవచ్చు..."

కోల్గేట్ టూత్ పౌడర్‌తో మీ చిగుళ్ళను,
చెడుశ్వాసను కూడా అరికట్టండి.
పళ్ళను
కాపాడుకోండి.




కోల్గేట్ టూత్ పౌడర్ ఎంతో మెత్తగా ఉండే తెల్లని పౌడర్.
అది అతి మృదువుగా మీ చిగుళ్ళను తోముతుంది.
అంతేగాకుండా దానిలో ఉండే సున్నితమైన మెరుగునిచ్చే
పదార్థం మీ పళ్ళ మీది పాచిపొరలను తొలగిస్తుంది. మీ
పళ్ళను శుభ్రపరచి తెల్లగా చేస్తుంది. కోల్గేట్‌లోని పుష్కలమైన నురుగునిచ్చే చర్య పళ్ళ సందులలోనికి
చొచ్చుకుపోయి చెడు వాసనను దంతక్షయకారకములైన
సూక్ష్మక్రిములను తొలగిస్తుంది.
మీ కుటుంబానికి కోల్గేట్ టూత్ పౌడర్‌తో అధునాతనమైన
తీరులో దంతరక్షణ సమకూర్చండి. దానియొక్క చల్లని,
పిప్పరమెంట్ రుచిని వారంతా మెచ్చుకుంటారు.

TP.G.30TL



## గమ్మత్తు?

సాకీ సినిమాల కెగబడి పోయిందని
మరో చషకం మధువు సేవించాడు
నిన్న కలలో ఒమర్ ఖయ్యాం —
తెలివికి కైపుకీ మధ్య
తిన్నని అవస్థయే నట సుఖం!
గోరీలో డియర్ ఖయ్యాం -
సారీ — నీ భాష్యం తగలడుతోంది
( పాపం, ద్రాక్షాసవంలో కల్తీ ఎరగవు
కాబోలు — )
కల్తీ దొంగ సారా ప్రియులు నీ-
అసంఖ్యాక శిష్యులు
కష్టపడి [ గిల గిల్లాడి ] చచ్చారు
మొన్న మొన్న ...

— కే ఎ స్వీ

## అవసరం

సాగుతున్న తమ దాంపత్యాన్ని విధి చిన్నచూపు చూసింది. రాధ చాలాసార్లు కడుపు నొప్పి అనేది. క్రమక్రమంగా నీరసించి పోయింది. దేహం పాలిపోయింది. రెండు మూడుసార్లు డాక్టరు దగ్గరకు వెళ్ళారు. డాక్టరు మందులు ఇచ్చారు. అవి వాడినా ఫలితం కనిపించలేదు. రాధ నొప్పి మరింత ఎక్కువయ్యింది. పగలో రాత్రిళ్ళు లేచేది కడుపు నొప్పితో గిలగిల్లాడి పోయేది ఒకటి రెండుసార్లు రక్తం బొట్లు బొట్లుగా నోటిలోంచి పడేది డాక్టరు ఏవేవో పరీక్షలు చేసి, ఎక్స్‌రేలు తీయించాక ఆపరేషన్ చెయ్యాలన్నాడు ఆపరేషన్‌కి వెయ్యి రూపాయలు అవుతాయన్నాడు వెయ్యి రూపాయలు తనకెక్కడివి? చిన్న ఉద్యోగం. ఉన్న కాస్తా కూస్తా వీకెండ్స్‌లో ఖర్చు చేసే వారు రాధ ఒంటిమీద కూడా ఏమీ బంగారం లేదు. తను సరిగ్గా ఈశ్వాళ మూర్తి ఉడిగి ఎట్టి ఆఫీసులో అడిగాడు. అప్పు పుట్టలేదు. ఉన్న కొద్దిపాటి స్నేహితులు కూడా ఏమీ చెయ్యలేకపోయారు. వెయ్యిరూపాయల కోసం తను అడగని స్నేహితుడు లేడు. తిరగని చోటు లేదు దేశం కాని దేశం అయినా సంపాదించలేక పోయాడు. అయిన వాళ్ళని అడగడానికి అభిమానం అడ్డు వచ్చింది. రాధకి క్రమక్రమంగా ఉధృతం అయ్యింది. దగ్గు, నొప్పి ఆయాసం, రక్తం కక్కుకోవటం. మధురంగా గడిచిన రాత్రులు పీడకలల్లా




# అవసరం

పరిణమించాయి. రాత్రుళ్లంతా జాగారం. పగలు ఆఫీసు చివరి రోజుల్లో పగలు కూడా రాధకోసం ఆఫీసుకి శెలవు పెట్టాడు. ఎక్కువ లీవ్ లేకపోవడంవల్ల లాస్ ఆఫ్ పేగా పెట్టవలసి వచ్చింది. డబ్బు సమకూరేవరకూ ఆ మాత్రలే తినిపించాడు. ఎంత త్వరగా ఆపరేషన్ చేస్తే అంత మంచిదని డాక్టర్ చెప్పాడు.

ఆ రోజు రాత్రి మళ్లీ రాధకి ఉప్పెనలా నొప్పి వచ్చింది. మళ్లీ రక్తం కక్కుకుంది. తను రక్తం తుడిచి రాధని తన చేతుల్లోకి తీసుకున్నాడు. "ఏమండీ! మీరు నన్నెంతో ఆదరించారు. కాని మిమ్మల్ని నేను సుఖపెట్టలేకపోయాను. నే పోయాక మీరు మళ్లీ పెళ్లి చేసుకోండి. నే నింక వెళ్ళిపోతున్నానండీ. ఇవి నా చివరి ఘడియలు" అంది రాధ.

"లేదు రాధా లేదు. రేపెలాగయినా డబ్బు సంపాదిస్తాను – ఆఫీసులో ఒక స్నేహితుడు గట్టిగా ప్రయత్నిస్తున్నాడు. రేపే ఆపరేషనుకి వెడదాం" అన్నాడు తను. కాని ఆ అవసరం లేకపోయింది. రాధకి వెంటనే నొప్పి ఆ వెనుక రక్తం వచ్చాయి. తన చేతుల్లోనే పోయింది రాధ. తనువు చాలించింది. 'రాధా, రాధా' అని గుండెలు పగిలేలా ఏడ్చాడు తను. ఇంటివారు కూడా వింతో విచారించారు. 'నేను అశక్తుణ్ణి రాధా అవసరానికి డబ్బు తేలేక నిన్ను బ్రతికించుకోలేక పోయాను' అని గుండెలవిసేలా ఏడ్చాడు తను. కాని తన రాధ తిరిగి రాలేదు.

రాధ లేని మద్రాసులో తను ఉండలేక పోయాడు. ఇద్దరూ సంతోషంగా మద్రాసులో అడుగు పెట్టారు కాని రాధని బూడిద చేసి ఒక్కడూ శూన్యంగా రైలెక్కాడు. రైలు వేగంగా పరిగెడుతుంటే మద్రాసు లోని హైకోర్టు బిల్డింగు, మూర్ మార్కెట్టు, సైనాబజారు, మెరీనా, పార్థసారధి, కపిలేశ్వర కోవెలలు, మహాబలిపురం, తిరుపతి అన్నీ సినిమా రీళ్ళలా కళ్ళకు కట్టాయి ...

రావ్ వర్తమానంలోకి వచ్చాడు. అతని కళ్ళు అశ్రువులు వర్షిస్తున్నాయి. కర్చీఫ్‌తో మొహం తుడుచుకున్నాడు. రాధ స్మృత్యంజలిగా తను మళ్లీ పెళ్లి చేసుకోలేదు. గొప్ప చెప్పుకోవడం కాదు. రాధ లేని జీవితం శూన్యం. రాధ పోవడం తోటే తన వాళ్ళు మళ్లీ తన దగ్గర చేరారు తను కూడా వాళ్ళ తప్పుల్ని క్షమించాడు. కష్టపడి పైకొచ్చాడు. ఆఫీసరయ్యాడు ఈనాడు బేంకులో తన దగ్గర కొన్ని వేలున్నాయి. కాని లేనిది రాధ మాత్రమే. ఈ ఇన్ని వేలూ తన రాధని మళ్లీ తీసుకురాలేవు తల్లిదండ్రులు పోరారు తనని మళ్లీ పెళ్లి చేసుకోమని. కాని తను వాళ్ల మాటలు లెక్కచెయ్యలేదు. అందరూ తనని పిచ్చివాడన్నారు. అపర శ్రీరామ చంద్రుడన్నారు. ఇంట్లో ఒక రూము రాధకి కేటాయించాడు. అందులో రాధ కట్టుకున్న బట్టలు, పట్టుచీర అవీ వున్నాయి. గోడకి రాధ పటం. మద్రాసు ఫోటోల ఆల్బమ్. రాధ పటానికి గంధపు పువ్వుల దండ. రాధ నవ్వుతూ తనని రోజూ ఆ పటంలోంచి పలకరిస్తుంది ప్రేమంటే రాధదే తను షాజహాను కాదు. రాధకోసం పెద్ద మందిరాలు కట్టించలేదు. ఏదో ఉడతా భక్తిగా లోకల్ హాస్పటల్లో ఓ బెడ్‌కి డొనేట్ చేశాడు. రాధలాంటి తనలాంటి అభాగ్యులకి పనికొస్తుందని ... ...

రావ్ మళ్లీ వర్తమానంలోకి వచ్చాడు. ఒళ్ళంతా చెమట పట్టింది. నో మూర్తికి తనలా కాకూడదు రావ్ బెల్లు నొక్కాడు. మెసెంజరు వచ్చాడు మూర్తిని పిలవమన్నాడు మూర్తి వచ్చాడు. "మిస్టర్ మూర్తీ, మీరిందాకా చెప్పినవి విన్నాను మీబాధ నర్థం చేసుకున్నాను ఆఫీసులో లోన్ లాభంలేదని ఎకౌంటెంటుగారు చెప్పారు. ఫర్వాలేదు. నే నిస్తాను. ఈ చెక్ తీసుకోండి రెండు వేలకి. ఇంకా కావాలంటే అడగండి. నెమ్మదిగా ఇద్దురుగాని లెండి డబ్బు గురించి వర్రీ కాకండి. మరేమీ భయపడకండి. షి విల్ బి ఆల్ రైట్." "సార్. సార్. మీరు నిజంగా దేముడు సార్." "నోనో. మనిషినిదేముడితో పోల్చకండి. ఏదో నాకు కలిగింది. మీకు కావలసినంత లీవ్ తీసుకోండి. వెళ్లండి. వెంటనే మీ భార్యకి కావలసినవి చూడండి." మూర్తి వెళ్ళాక రావ్ తృప్తిగా నిట్టూర్చాడు.

* * *

ఆ రోజు మూర్తి వాళ్లింట్లో డిన్నర్ ఏర్పాటు చేశాడు రావ్ సహాయానికి కృతజ్ఞతగా. "శారదా! ఈయనే రావ్ గారు. మా బాస్. నీకు ఆపరేషన్‌కి సహాయం చేసిన దేవుడు." "ఏమ్మా! కులాసానా" అన్నాడు రావ్. శారద కృతజ్ఞతా పూర్వకంగా నమస్కరించింది. ముగ్గురూ సంతోషంగా గడిపారు. ఆ దంపతులు రావ్ సహాయాన్ని మరీ మరీ గుర్తు చేశారు రావ్ చాలా ఇబ్బంది ఫీలయ్యాడు. రాధ పటంలోంచి రావ్‌ని ఆశీర్వదిస్తున్నట్లు నవ్వింది.

## ప్రజాహక్కు

ప్రజాహక్కు
చట్టాల గుబురులో దాగుంటే
పాలకుడి కిక్కు
రాకెట్‌లా దూసుకుపోతోంది.

— టి. ఎస్. ఎన్. కుమారి